

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 12 | డిసెంబర్ | 2025 | పేజీలు : 15










# తీర్పు.. ఇచ్చేశారు

మొదటి విడత పంచాయతీ పోలింగ్ ప్రశాంతం

పర్యావరణహిత గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు

వరంగల్ లో 86.83 శాతం, మహబూబాబాద్ లో86.99 శాతం, హనుమకొండ లో 81.39, జనగామ లో 87.33, ములుగు లో 78 .65, భూపాలపల్లిలో 82. 26 శాతం పోలింగ్ నమోదు

సమస్యాత్మక ప్రాంతాల పై నిఘా

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి, ఎస్ పిలు

ఉమ్మడి జిల్లా యంత్రాంగం కృషి భేష్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 11, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో గురువారం నిర్వహించిన తొలి విడత పల్లె పోరు పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాటు నడుమ ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. వణికించే చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు

మిగతా 2లో..

## గెలుపొందిన అభ్యర్థులు వీరే

### కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 11, మేజర్ న్యూస్, రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా గురువారం పోలింగ్ అనంతరం

మిగతా 2లో..

---

## ములుగు జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 78.65%



2లో



## ఈనెల 21 న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగపరచుకోండి

2లో

ప్రధాన న్యాయమూర్తులు నిర్మల గీతాంబా, పట్టాభి రామారావు

## మల్లంపల్లి వంతెన మరమ్మత్తుకు ట్రాఫిక్ మళ్లింపు

3లో



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి



5లో

# తీర్పు...ఇచ్చేశారు



మొదటి పేజీ తరువాయి..

బారులు తీరారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికి ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించారు. పోలింగ్ గంట గంటకు పెరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత పోలింగ్ ప్రక్రియను జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఎంత మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఎన్నికల సిబ్బంది , పోలీస్ సిబ్బంది గురించి కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సరళి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ అనంతరం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియకు చేపట్టే ఏర్పాట్లను కలెక్టర్లు పరిశీలించారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి, ఎస్ పిలు...

గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి గ్రామ పంచాయతీ లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు ఆయా జిల్లాల ఎస్ పిలు సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్ల తో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరు తెన్నుల పై అధికారులతో క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. కమిషనరేట్ పరిధిలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం సుమారు 2 వేలకు పైగా పోలీసులను వినియోగించారు.

### గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు...

వరంగల్ జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్‌లో పర్యావరణహితంగా అలంకరించిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు అహ్లాదకరమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి మండలంలో రెండు చొప్పున హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పచ్చని మొక్కలు , పూల అలంకరణ , ప్లాస్టిక్ రహిత సామాగ్రి , పర్యావరణహిత అలంకరణతో ఓటర్లను మైమరపించే అనుభూతిని కల్పించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ సౌకర్యం, చిన్న పిల్లల తల్లుల కోసం ప్రత్యేక కుర్చీలు అందుబాటులో ఉంచారు. లంచ్ సమయంలో ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా అరటి ఆకులు, ఎండు విస్తరాకులు ఉపయోగించారు.

### హనుమకొండ జిల్లాలో 83.95 శాతం పోలింగ్ నమోదు...

హనుమకొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం నిర్వహించిన పోలింగ్ లో 83.95 శాతం పోలింగ్ నమోదు అయింది. భీమదేవరపల్లిలో 82.61 శాతం పోలింగ్ నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 86. 17 శాతం , కమలాపూర్ లో 72. 75 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

### వరంగల్ జిల్లాలో 86. 83 శాతం పోలింగ్ నమోదు...

వరంగల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 86. 83 శాతం నమోదు అయింది. పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,10, 487 ఓట్లు ఉండగా 95,938 ఓట్లు పోల్ అయినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 86. 83 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు పేర్కొన్నారు.

### జనగామ జిల్లాలో 87. 33 శాతం పోలింగ్ నమోదు...

జనగామ జిల్లాలో 87. 33 శాతం పోలింగ్ నమోదు అయింది. జిల్లాలోని ఘన్ పూర్, చిల్పూర్ , రఘునాథ్ పల్లి , జాఫర్ గడ్ , లింగాల గణపురం మండలంలో జరిగిన మొదటి విడత ఎన్నికల సందర్భంగా 87.33 శాతం పోలింగ్ నమోదు అయింది. పోలింగ్ నిర్వహణ ను ఏర్పాట్ల ను కలెక్టర్ , ఎన్నికల పరిశీలకులు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

### భూపాలపల్లి జిల్లాలో 82. 26 శాతం పోలింగ్ నమోదు

భూపాలపల్లి జిల్లాలో మొదటి విడతతో గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి , మొగుళ్లపల్లి మండలాలలోని 73 సర్పంచు స్థానాలకు , 552 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. మొదట విడత ఎన్నికల ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పోలీసులు, సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారు. మొత్తం 1,07, 690 ఓటర్లు ఉండగా 88, 588 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో 82. 26 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

### ములుగు జిల్లాలో 78. 65 శాతం పోలింగ్ ....

ములుగు జిల్లాలో 78. 65 శాతం పోలింగ్ నమోదు అయింది. జిల్లాలో



గురువారం గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి. ఏటూరునాగారం మండలాల్లో పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 60, 361 మంది ఓటర్లు ఉండగా 47, 472 పోల్ అయినాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78. 65 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. గోవిందరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 20, 402 మంది ఉండగా 15, 501 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75. 98 శాతం పోలింగ్ నమోదు అయింది. తాడ్వాయి మండలంలో మొత్తం ఓటర్లు 16, 680 మంది ఉండగా 13,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.50 శాతం పోలింగ్ నమోదు అయింది. ఏటూరు నాగారం మండలంలో మొత్తం ఓటర్లు 23, 279 మంది ఉండగా 18, 043 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.51 శాతం పోలింగ్ నమోదు అయింది.

మహబూబాబాద్ జిల్లాలో 86.99 శాతం పోలింగ్ నమోదు

మహబూబాబాద్ జిల్లాలో 86.99 శాతం పోలింగ్ నమోదు అయింది.






జిల్లాలో గురువారం గుడూరు, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్ , నెల్లికుదురు మండలాల్లో పోలింగ్ నిర్వహించారు. గుడూరు మండలంలో 86.07 పోలింగ్ నమోదు కాగా ఇనుగుర్తి మండలంలో 84.04 శాతం, కేసముద్రం మండలంలో 88.27 శాతం , మహబూబాబాద్ మండలంలో 87.78 శాతం , నెల్లికుదురు మండలం 87. 65 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.







# ములుగు జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ 78.65%

ములుగు ప్రతినిధి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి దశలో జిల్లా వ్యాప్తంగా 78.65 శాతం పోలింగ్ నమోదు అయింది. గోవిందరావుపేట, ఎస్.ఎస్. తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల్లో గురువారం జరిగిన ఓటింగులో మొత్తం 60,361 ఓటర్లలో 47,472 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోవిందరావుపేట మండలంలో 20,402 మంది ఓటర్లలో 15,501 మంది ఓటు వేసి 75.98% శాతం, ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలో 16,680 మంది ఓటర్లలో 13,928 మంది ఓటు వేసి 83.50% శాతం, ఏటూరు నాగారం మండలంలో 23,279 మంది ఓటర్లలో 18,043 మంది ఓటు వేసి 77.51% పోలింగ్ నమోదైంది. మొత్తం మూడు మండలాల్లో కలిపి మధ్యాహ్నం 1 గంట వరకు సంతృప్తికరమైన పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# మొదటి విడత పోలింగ్ తీరు ను పరిశీలించిన అబ్సర్వర్, కలెక్టర్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్: ఎన్నికల అబ్సర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం మొదటి విడత పోలింగ్ సరళి ని క్షేత్ర స్థాయి లో పరిశీలించారు ముందుగా కలెక్టరేట్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా వివిధ మండలాల పోలింగ్ సరళి ని పరిశీలించారు అనంతరం లింగాల ఘనపూర్ మండలం నెల్లూట్ల, రఘునాథ్ పల్లి మండలం నిడి గొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ





సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు.పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బంది కి తగు సూచలు అందజేశారు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.కాగా ఉదయం 9 గంటల వరకు 20.99, 11 గంటల వరకు 47. 92 శాతం పోలింగ్ నమోదు అయ్యింది





# పోలింగ్ కేంద్రాల పరిశీలన

### రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

రేగొండ, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గురువారం రేగొండ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, తాగునీటి సదుపాయం, విద్యుత్, షెడ్లు, శానిటేషన్తో పాటు పోలింగ్ సిబ్బంది హాజరు, భద్రతా బందోబస్తులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన






మాట్లాడుతూ... ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భద్రతతో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల కేంద్రాల వద్ద నిష్పక్షపాత వాతావరణం కోసం కఠినమైన నియంత్రణ చర్యలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే తక్షణ స్పందనతో పరిష్కరించాలంటూ ఆయన పోలింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, తహసీల్దార్ శ్వేతా, విద్య, రెవెన్యూ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## మల్లంపల్లి వంతెన మరమ్మత్తుకు ట్రాఫిక్ మళ్లింపు

ములుగు, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : జాతీయ రహదారి–163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు పనుల కారణంగా నేడు శుక్రవారం, రేపు శనివారం ఉదయం 9.30 నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 వరకు ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్లను గూడెంపాడు–పరకాల–రేగొండ– గాంధీనగర్–జంగాలపల్లి రూట్ మీదుగా మళ్లిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రకటించారు. వంతెన వద్ద అబట్మెంట్ ఎ 1, ఎ 2 పనులు పూర్తయ్యి, ప్రీకాస్ట్ గ్రిడర్ల లాంచింగ్ కోసం భారీ క్రేన్లు, రవాణా వాహనాలు ఉపయోగించాల్సి రావడంతో ఈ ట్రాఫిక్ నియంత్రణలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. వాహనదారులు సూచనలు పాటించి సహకరించాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి



గణపురం రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య:గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన వివిధ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షించి, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### గణపురం మండలంలో పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్





గణపురం రూరల్, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండల కేంద్రంలోని జెడ్పీ ప్రాథమి కోన్నత పాఠశాల, గాంధీనగర్లోని సిఎస్ఐ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన ఉదయం 10 గంటలకు నమోదైన పోలింగ్ శాతం, కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతుందా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ సం దర్శన రిజిస్టరులో సంతకాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొదటి విడత జరుగుతున్న గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లో గ్రామ పంచాయతి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఉదయం నుండి ఓటు హక్కు వినియోగానికి వస్తున్నారని, ఇంకా ఓటు వేయని అర్హులందరూ మధ్యాహ్నం 1 గంటకు ముందుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవు తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## మొదటి విడత పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సాధారణ ఎన్నికల అబ్జర్వర్ బాల మాయాదేవి



వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నిర్వహణలో భాగంగా గురువారం సాధారణ ఎన్నికల అబ్జర్వర్ బాల మాయాదేవి వర్ధన్నపేట మండలం లో కట్రియాల, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలు, పర్వతగిరి మండలం లోని వడ్లకొండ, పర్వతగిరి కళ్ళెడం, అన్నారం షరీఫ్, గ్రామాలు, రాయపర్తి మండలంలోని రామన్నగూడెం, మైలారం, కొండూర్, తిరుమలయపల్లి, రాయపర్తి లలో చేసిన పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హరిత పోలింగ్ బూతులను సందర్శించి పర్యావరణాన్ని పరిరక్షించుటలో భాగంగా హరిత పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం పట్ల అబ్జర్వర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పర్యావరణ హిత చర్యలు, ఓటర్లకు అందుబాటులో ఉంచిన సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించి, పోలింగ్ శాంతియుతంగా మరియు సజావుగా సాగేందుకు అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. అబ్జర్వర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించిన ఓటర్లు

వరంగల్, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జరిగిన మొదటి విడత పోలింగ్లో పర్యావరణహితంగా అలంకరించిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి మండలంలో రెండు చొప్పున హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. వర్ధన్నపేట మండలం ఇళ్లంద, కొత్తపల్లి, రాయపర్తి మండలం








దుబ్బతండ, రాగన్నగూడెం, పర్వతగిరి మండలం ఏబీ తండా, పర్వతగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు విశేష ఉత్సాహంతో పాల్గొన్నారు. కేంద్రాల్లో పచ్చని మొక్కలు, పూల అలంకరణ, ప్లాస్టిక్రహిత సామగ్రి, పర్యావరణహిత అలంకరణతో ఓటర్లకు మైమరపించే అనుభూతిని కల్పించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్చైర్ సౌకర్యం, చిన్న పిల్లల తల్లుల కోసం ప్రత్యేక కుర్చీలు అందుబాటులో ఉంచారు. లంచ్ సమయంలో ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా అరటి ఆకులు, ఎండు విస్తరాకులు ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.పర్వతగిరి మండలంలోని ఏబీ తండా పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ పాయింట్ ఓటర్లను ఆకట్టుకుంది. అనేక మంది అక్కడ ఫోటోలు తీసుకుంటూ తమ ఓటు హక్కు వినియోగించిన ఆనందాన్ని పంచుకున్నారు.గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలతో పాటు ఇతర పోలింగ్ స్టేషన్లను కూడా జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, నోడల్ అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో మొదటి విడత

# ఎన్నికల ప్రక్రియ పూర్తి

### 87.33 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం జిల్లాలోని గన్పూర్, చిల్పూర్, రఘునాథ్ పల్లి, జాఫర్గడ్, లింగాల గణపురం మండలంలో జరిగిన మొదటి విడుద ఎన్నికల సందర్భంగా87.33 శాతం పోలింగ్ నమోదు అయినట్టు పేర్కొన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల



ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి



హనుమకొండ టౌన్, డిసెంబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ నమలికొండ, జఫర్ ఘడ్, ఇల్లందు, పర్వతగిరి, కల్లెడ, వడ్లకొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నుల లపై పోలీసు కమిషనర్ అధికారులతో





క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. సీపీ వెంట డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీ వెంకటేష్, నర్సయ్య, నాగయ్య తో పాటు స్థానిక ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు పాల్గొన్నారు.

# గెలుపొందిన అభ్యర్థులు వీరే

మొదటి పేజీ తరువాయి..











మధ్యాహ్నం కౌంటింగ్ ప్రక్రియ ను నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం గెలుపొం దిన అభ్యర్థులను ప్రకటిం చారు. అధికారు లు విడ దల చేసిన వివరాలు ప్రకా రం గెలుపొందిన అభ్య ర్థులు వర్ధన్నపే ట మం డలం రాందాస్ తండలో సర్పంచ్ గా బానోతు వెంకన్న ఎన్నికైనా రు. దివిటిపల్లి గ్రామంలో ఏడు దొడ్ల అహల్య దేవి సర్పంచ్ గా విజయం సాధిం చారు. వెంకట్రా పుపల్లి గ్రామ సర్పం చ్ గా పుల్ల పావని గెలుపొం దారు. మహబూబ్ నగర్ సర్పంచ్ గా పెల్లి మహేందర్ రెడ్డి గెలుపొందారు. రామన్నగూడెం సర్పంచ్ గా ఆకుల శోభ గెలుపొందారు. షనీష్ తండ సర్పంచ్ గా భూక్య భూల గెలుపొందారు. కడారి గూడెం సర్పంచ్ గా పింగిలిన్ నాగమణి , రామవరం గ్రామ సర్పంచ్ గా మీనా గెలుపొందారు. పర్వతగిరి మండలం లో తూర్పుతండాలో బానోతు దశరథం , సీకే తండా ధరావత్ లక్ష్మీ, బురుగుట్ట తండా బానోత్ విజయ లక్ష్మీ, నారాయణపురం మూడు జంప గెలుపొందారు. రాయపర్తి మండల లో దుబ్బతండ సర్పంచ్ గా దేదావత్ గోపాల్, జేతురాంతండా (కే) గూగులోతు సప్న, రాయపర్తి మండలంలోని ఎర్రకుంట తండా బుజ్జమ్మ , పాణ్యానాయక్ తండ హిరామీలునావత్ , కొత్తూర్ కందికట్ల స్వప్న లు గెలుపొందారు. పర్వతగిరి మండలంలో అనంతారం డౌతు శ్రీలత, బూరుగుమల్ల ఎలికట్ట కృష్ణవేణిలు గెలుపొందారు. వర్ధన్నపేట మండలం లోని చెన్నారం చిందం లలిత, అంబేద్కర్ నగర్ చిటూరు రాజులు గెలుపొందారు. పర్వతగిరి మండలంలోని రోల్ లకత్ లునావత్ దేవి, బట్టుతండా మంజుల బట్టుచ మత్యతాండ నేతవాత్ లలిత, హత్యాతండ బాధవత్ కిషన్ లు గెలుపొందారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి శారద మన్నూర్ , చంద్రుతండా భూక్య నీల (ఏకగ్రీవం), రామోజీ కుమ్మరి గూడెం తండా భూక్య సుశీల(ఏకగ్రీవం)గెలుపొందారు. పర్వతగిరి మండ లం ముంజ్యాల కుంట తండా తేజావత్ ఝాన్సీ, ఇస్లావత్ తండా మూడు సునీతలు గెలుపొందారు. రాయపర్తి మండలం వాంకుడోత్ తం డా వాంకుడోత్ దేవేందర్ (ఏకగ్రీవం), గట్టికల్ చావ్య హేమలత, కేశవా పూర్ గుజే సుధాకర్, జిగురాం తండ గుగులోతు సునీత, మురిపిరాల పొదగోని నాగరాజులు గెలుపొందారు. పర్వతగిరి మండలం పెద్దతండా భూక్య సుశీల, గోపనపల్లి నాంపల్లి విజయ, ఏబి తండ గూగులోతు కిషన్, చింతా నెక్కొండ జి. రమేష్లు గెలుపొందారు. రాయపర్తి మండలం గణేష్ తండా సునావత్ రఘు, మైలారం చిర్ర వేణు, వెంకటేశ్వరపల్లి సంకినేని సారయ్య, బాలునాయక్ తండా భూక్య శ్రీదేవి, జయరాంతండా (ఎస్) గూగులోతు రమేష్, బాలాజీ నగర్ భూక్య మోహన్, అరెగూడెం బల్లకారి యాకయ్య,లు గెలుపొందారు. పర్వతగిరి మండలం రాపూరు గుగులోతు భద్రమ్మ, గుగులోతు తండా గుగులోతు గమ్మి, మూడెద్దుల తండా లక్ పత్ మూడు, కల్లెడ శ్రీనివాస్ నక్కలపల్లి లు గెలుపొందారు. పర్వతగిరి మండలం కొంకపాక రాయబారపు రమాదేవి, శ్రీనగర్ ఎర్రంనేని హైమావతి (ఏకగ్రీవం) అన్నారం షరీఫ్ గాడిపల్లి మహేందర్, ఏనుగల్ తౌర్రి పద్మ, చౌటుపల్లి మట్టపల్లి వెంకటేశ్వర్లు గెలుపొందారు. రాయపర్లి మండలం పెరికేడు తీగల సాయిలు, ఊకల్ బానోతులాలి, కొలనుపల్లి వంగాల ఎల్లమ్మ, తిరుమలాయపల్లి బరిగల బాబులు గెలుపొందారు. రాయపర్తి మండలం కొండాపూర్ కనుకుంట్ల మంజుల, జైరామ్ తండా (కె) లావుడ్య శిల్పాలు గెలుపొందారు. పర్వతగిరి మండలం సోమారం ఎల్పుల శ్రీనివాస్, ధూప తండా ధర్మోస్తు తిరుపతి (ఏకగ్రీవం) జమలాపురం జన్ను కనకయ్య , మోత్యా తండా రామావత్ తారమ్మ, మాల్యాతండ భూక్య మంజుల గెలుపొందారు.

# మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





తాడ్వాయి డిసెంబర్ 11మేజర్ న్యూస్ సూర్య సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు లేబర్ ను ఉపయోగించుకొని 24 గంటలు షిఫ్ట్ ల వారిగా పనులు చేయాలని,నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండ జిల్లాలో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

### జిల్లాలో పోలింగ్ 83. 95 శాతం నమోదు

### హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, డిసెంబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 21.73 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 18.66 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 15.39 పోలింగ్ శాతం నమోదైనట్లు తెలిపారు. అదేవిధంగా ఉదయం 11 గంటల వరకు భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ శాతం 55.46 నమోదు కాగా, ఎల్కతుర్తి మండలంలో 50.18 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో పోలింగ్ 43.49 శాతం నమోదయినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు భీమదేవరపల్లి మండలంలో 82.61 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలం లో 86.17 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 72.75 పోలింగ్ శాతం నమోదయిందన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మొత్తం 83.95 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. మూడు మండలాల్లో పోలింగ్



ప్రశాంతంగా సాగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. భీమదేవరపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 40,897 మంది ఉండగా, 33,783 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.61 శాతం నమోదు అయినట్లు తెలిపారు. ఎల్కతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 31915 మంది ఉండగా, 27,621 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.55 శాతం నమోదు అయింది.కమలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 55,839 మంది ఉండగా, 46,599 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.45 శాతం నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## బిజెపిలో చేరిన బీఆర్ఎస్ యువకులు



మహాదేవపూర్ డిసెంబర్ 11.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ చెందిన యువకులు బిజెపి పార్టీలోకి చేరారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి సమక్షంలో టి ఆర్ ఎస్ పార్టీ చెందిన నేన్నాల శేఖర్. జోడు పవన్. సాగర్. వంశీ. మహేష్. లక్ష్మణ్. కార్తీక్. వినయ్. మహేష్ తో పాటు మహాదేవపూర్ లోని 9వార్డు కు టి ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థి పోతరవేణి విక్రమ్ లు బిజెపి పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఆయన పరిపాలకనకు ఆకర్షితులై యువకులు బిజెపి వైపు వస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని సర్పంచ్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ ప్రధాన కార్యదర్శి బల్ల శ్రవణ్ మండల నాయకుడు కన్నబోయిన ఐలయ్య తో పాటు కొక్కు శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్, బీజేపీ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చాగర్ల రమాదేవి రవీందర్.వార్డు సభ్యులు గా పోటీచేస్తున్న వెంకటస్వామి, పోషం పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి..గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### ఏబీఆర్ ట్రస్టు ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు రూ.3లక్షలు

### సర్పంచ్ అభ్యర్థి - వీరగోని రాజ్ కుమార్



గీసుగొండ డిసెంబర్ 11 మేజర్ న్యూస్(సూర్య): తనకు ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని,నిత్యం ప్రజల మధ్యలో ఉంటానని,ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని గీసుగొండ సర్పంచ్ అభ్యర్థి వీరగోని రాజ్ కుమార్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో రెండవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటిఇంటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. కొండా వర్గం తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి వీరగోని రాజ్ కుమార్ కు మద్దతుగా ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి సతీమణి అల్లం స్వప్నా దేవి ఎస్సీ కాలనీలో ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా ఆమె ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు.ఇల్లు లేని నిరుపేదలకు ఏబీఆర్ ట్రస్టు ద్వారా దశలవారీగా రూ.3లక్షలు ఇంటి నిర్మాణానికి అందిస్తామని నిరుపేదలకు బరోసా కల్పించారు. గీసుగొండ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరగోని రాజ్ కుమార్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.



# పోలీసుల మానవీయ సేవాభావం

### వృద్ధుడి ని వీల్‌చైర్ తో పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి సహాయం చేసిన డీఎస్పీ, సిబ్బంది వారి సేవాభావానికి ఎస్పీ సంకీర్త్ ప్రశంస

రేగొండ, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల డ్యూటీలోనే కాదు, మానవీయతలోనూ ముందంజలో ఉందని మరోసారి రుజువు చేసింది. గురువారం రేగొండ మండలంలోని ఒక పోలింగ్ కేంద్రంలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ ఓటరు ని వీల్చైర్ పై పోలింగ్





కేంద్రం వరకు తీసుకెళ్లి ఓటు వేయడానికి సహాయపడిన డీఎస్పీ సూర్యనారాయణ, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ సేవాభావం విశేషంగా నిలిచింది. ఈ మానవీయ సేవను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రతీ ఓటరు కి భద్రత, సౌకర్యం కల్పించడం తమ ప్రధాన బాధ్యతని తెలిపారు. ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటు వేయగలిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో మానవీయత, సేవాభావాన్ని ప్రతిబింబించేలా పనిచేసిన డీఎస్పీ, సిబ్బందిని ఎస్పీ సంకీర్త్ అభినందించారు.

## 21 న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగపరచుకోండి

వరంగల్ లీగల్ :డిసెంబర్ 11: మేజర్ న్యూస్ (సూర్య) ఈనెల (డిసెంబర్) 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరుచుకోవాలని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ సేవ సంస్థల చైర్మన్లు వి బి నిర్మల గీతాంబా, డాక్టర్ కె పట్టాభి రామారావు లు అన్నారు. వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ భవనంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై మీడియా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి 21 డిసెంబర్ 2025 (ఆది వారం) రోజున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు, నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించతల పెట్టామని లోక్ అదాలత్ విజయవంతం చేయడం కొరకు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులతో, పోలీసు, రెవెన్యూ అధికారులతో, వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించామని తెలిపారు. లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇన్సూరెన్స్ బ్యాంకు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ-లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని, ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్, చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగాతెలియజేశారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 692 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. వీటిలో క్రిమినల్ 328, ఎన్.ఐ.యాక్ట్ 79, ఎం.ఎ.సి.టి 61, మనీ రికవరీ10, సివిల్ 6, ఎలక్ట్రిసిటి కేసులు 208, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు 900, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు110 గుర్తించామన్నారు. ఈ కేసులను పరిష్కరించుటకు వరంగల్ జిల్లాలో7, నర్సంపేట మండల కోర్టులో1 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, హనుమకొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 743 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామని, వీటిలో క్రిమినల్ 555, ఎన్.ఐ.యాక్ట్ 61, ఎం.ఎ.సి.టి45, మనీ రికవరీ5, సివిల్ 40, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు 1948, బి.ఎస్.యన్. ఎల్.ప్రీ-లిటిగేషన్ కేసులు 243గుర్తించామన్నారు. ఈ కేసులను పరిష్కరించుటకు హనుమకొండ జిల్లాలో10, పర్కాల మండల కోర్టులో2 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి ఈనెల నాలుగవ తేదీ నుండి ప్రి-లోక్ అదాలత్ ను వరంగల్ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరంఅవుతుంద నిభావిస్తున్నామని అన్నారు.రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి కేసులను సాయంత్రం 5 గంటలలోపు రాజీ కుదుర్చుకునేలా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ, ఇంచార్జి కార్యదర్శులు ఎ.ప్రదీప్, జి.రామలింగం పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

వరంగల్, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, దివిటిపల్లి గ్రామాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, సక్రమంగా ముగిసిన తీరు గురించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల సౌకర్యాలు, పోలింగ్ బృందాల విధుల నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించి సంబంధిత సిబ్బందిని అభినందించారు.తరువాత కలెక్టర్ కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా



పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎటువంటి తప్పిదం లేకుండా అమలు చేయాలని, లెక్కింపులో ఏవైనా సందేహాలు తలెత్తకుండా అధిక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వింటర్ జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కోడ్ ముగిసే వరకు

## విజయోత్సవాలు నిషేధం

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 11 మేజర్ న్యూస్: మొదటి విడత ఎన్నికల ఫలితాలు వెల్లడించినప్పటికీ విజ యోత్సవ ర్యాలీలు నిషే ధమని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలి పారు. జిల్లాలో మూడు దశల పంచా యతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని. నియమాలను అతిక్రమించే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యతని. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు



హనుమకొండ, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.శివ కుమార్ నాయుడు గురువారం పరిశీలించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు చింతలపల్లి, దామెర, బావు పేట, కమలాపూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి సూచనలు చేశారు. ఆయన వెంట జడ్పీ సీఈవో రవి, ఎంపీడీవోలు బాబు, విజయ్ కుమార్, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ప్రసాద్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### మూడు మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ, డిసెంబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. మొదటి విడతలో జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైంది. మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు హనుమ కొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్



లోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కమలాపూర్ మండలం శంభునిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో, ఉప్పల్ లోని ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఎంతమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఎన్నికల సిబ్బంది, పోలీసు సిబ్బంది గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ అనంతరం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పోలింగ్ కేంద్రాల వారిగా త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులకు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులను పోలింగ్ సరళి ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు




పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్లను ఓటరు స్లిప్ తో పాటు గుర్తింపు కార్డులు తెచ్చుకున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ సరళి గురించి కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం లో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని, పోలింగ్ ప్రశాంతంగా సాగే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. పోలింగ్ నిర్వహణతోపాటు కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మూడు మండలాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. కలెక్టర్ వెంట ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్ కుమార్, తహసిల్దార్ ప్రసాద్ రావు, భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ రాజేష్, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, తహసిల్దార్ సురేష్ కుమార్, స్పెషలాఫీసర్ నరసింహస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## నమస్తే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### మేయర్ గుండు సుధారాణి

### సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమంపై అవగాహన



వరంగల్ టౌన్, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: డి స్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు'నమస్తే కార్యక్రమాన్ని సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం డి స్లెడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్య క్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మల వ్యర్థాలు నిర్వహించే సిబ్బందికి నమస్తే కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని అన్నారు. మాన్యువల్ పద్ధతికి పూర్తిగా చెక్ పెట్టి, డ్రైన్స్ నుంచి వ్యర్థాలను యంత్రాలతోనే తొలగించాలని అన్నారు. ఇది కార్మికుల భద్రతకు, పరిశుభ్రత ప్రమాణాలకు అత్యంత అవసరమని తెలిపారు. డీ-స్లడ్జింగ్ కార్యకలాపాలను సురక్షితంగా, ప్రమాణాలతో నిర్వహించేందుకు ఎంపానెల్ చేసిన ఏజెన్సీ ద్వారా ఆపరేటర్లకు శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. మరింత సమర్థంగా సేవలు అందించేందుకు ప్రతి ఆపరేటర్కు మూడు వార్డులను కేటాయించి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకుల డీ-స్లడ్జింగ్ తప్పనిసరిగా చేపట్టేలా షెడ్యూల్ రూపొందిస్తున్నామని చెప్పారు. సెప్టిక్ ట్యాంకు ఆపరేటర్లు టోల్ ఫ్రీ నంబర్ 11420 పై ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకు శుభ్రపరచుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు , ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి నగరంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని మేయర్ గుండు సుధారాణి సూచించారు. సమావేశంలో సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ,ఆస్కీ ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

## సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి


### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ , డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద, కొత్తపల్లి, రాయపర్తి మండలం దుబ్బతండ, రాగన్నగూడెం, పర్వతగిరి మండలం ఏబీ తండా, పర్వతగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, సిబ్బంది డ్యూటీల అమలు, పోలింగ్ సాగుతున్న విధానం, భద్రతా చర్యలు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. సమర్థవంతమైన పోలింగ్ నిర్వహణకు సంబంధిత అధికారులకు పలు



సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఏ విధమైన నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని, ప్రతి ఓటర్ కు సౌకర్యవంతమైన, అంతరాయం లేని వాతావరణం కల్పించడం సిబ్బందిపై ఉన్న ప్రధాన బాధ్యతఅని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్



కేంద్రాల వద్ద క్రమశిక్షణ, పారదర్శకత, నిబంధనల ఖచ్చితమైన అమలు అత్యంత ఔచిత్యం కలదని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంటజెడ్పీ సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ సుమా, నోడల్ అధికారులు, ఎంపిడీవోలు, తహశీల్దార్లు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పతనం ప్రారంభమైంది



### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
### నియోజకవర్గంలో బోణీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి

గీసుగొండ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికలతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం గీసుగొండ మండలం ఊకల్ హవేలీ, శాయం పేట, బొడ్డుచింతలపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడు తూ. .సర్పంచ్ ఎన్నికలతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం మొదలైందని అన్నారు. మొదటి విడతలో భాగంగా నియోజకవర్గంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెండ్యాల మహేందర్ రెడ్డి గెలుపే నిదర్శమని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని అన్నారు.మళ్ళీ మోసపోవడానికి సిద్ధంగా లేరని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.ప్రతీ యేటా గ్రామ పంచాయతీలకు నిధులు అందించి కులవృత్తులకు ప్రోత్సాహం అందించారని తెలిపారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కులవృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయని..మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ అటకెక్కిందని, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇవ్వమని, పింఛన్లు నిలిపి వేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.వారి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



ఎప్పుడూ ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడిగేందుకు వస్తే ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సొంతగూటికి చేరిన బేతినేని వీరారావు,మండల సదానందం..

గీసుగొండ మండలం ఊకల్ గ్రామంలో గతంలో కాంగ్రెస్ చేరిన మాజీ ఎంపీటీసీ బేతినేని వీరారావు,సీనియర్ నాయకులు మండల సదానందం ఆ పార్టీ వీడి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగ పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించారు.కార్యక్రమంలో గీసుగొండ మాజీ జెడ్పీటిసి పోలీస్ ధర్మారావు, నాయకులు అంకతి నాగేశ్వరరావు,గుర్రం రఘు,ఊకల్ సర్పంచ్ అభ్యర్థి శోభన్ బాబు,వీరారావు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికల్లో 5వ బెటాలియన్ పోలీసులు విశేష సేవలు

గోవిందరావుపేట, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : గోవిందరావుపేట మండలంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలను శాంతియుతంగా, ప్రజలు ఎలాంటి అవరోధాలూ లేకుండా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా చేయడంలో 5వ బెటాలియన్ పోలీసులు విశేష సేవలు అందించారు. కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు బెటాలియన్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ప్రత్యేకంగా వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు పోలీసు సిబ్బంది ముందుండి సహాయ సహకారాలు అందించడం స్థానికులను ఆకట్టుకుంది. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులను సురక్షితంగా ఓటు కేంద్రాలకు తీసుకెళ్లి తిరిగి పంపే విధంగా సిబ్బంది ఆదర్శప్రాయంగా వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా సాగేందుకు సేవలందించిన 5వ బెటాలియన్ పోలీసులను ప్రజలతో పాటు ఎన్నికల అధికారులు కూడా అభినందించారు.



# ఆశీర్వదిస్తే పెద్దతూండ్ల గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



### ఫుట్ బాల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించండి
### మోడల్ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తా
### పెద్దతూండ్ల గ్రామా అభివృద్ధిలో భాగస్వాములవ్వండి
### ఇంటింటి ప్రచారంలో దూసుకెళ్తున్న మందపెల్లి శ్రీధర్

మల్హార్, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : పెద్దతూండ్ల గ్రామ అభివృద్ధికి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే పెద్దతూండ్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతూ నిజమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మందపెల్లి శ్రీధర్ గ్రామ ప్రజలను కోరారు. ఈ నెల 17 న జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఫుట్ బాల్ గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆశీర్వదంతో వేసే ఓటు మాకు ధైర్యం అని మన గ్రామానికి మార్పు తీసుకొచ్చే శక్తి ప్రజలు, యువతకు ఉందని చదువుకుని గ్రామ సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెద్దతూండ్ల గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా అందుబాటులో ఉండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గతంలో వార్డు సభ్యులుగా పని చేసి ప్రజలకు అందుబాటులో ఉన్నానని





తెలిపారు. విద్యుత్,త్రాగు నీరు, రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేశానని గుర్తు చేశారు. మన పెద్దతూండ్ల గ్రామం మరింతగా అభివృద్ధి చెందాలంటే రాజకీయాలు ముఖ్యం కాదని పని చేసే సర్పంచ్ కావాలని, దానికి గ్రామ ప్రజలు సహకరించి మా గెలుపులో భాగస్వామ్యం కావాలని కోరారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, మహిళల శ్రేయస్సు,పెన్షన్లు, మౌలిక వసతులన్నిటికీ ఒక ప్రణాళిక బద్ధంగా శాశ్వత పరిష్కారం తీసుకువస్తామని హామీ ఇచ్చారు.


## మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



తాడ్వాయి డిసెంబర్ 11మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కనుక భక్తుల సౌకర్యార్థం కోసం ప్రభుత్వం పునర్నిర్మాణ పనులను చేపడుతుంది .మంగళవారం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని దేవతల గద్దెల ఆవరణలో మాస్టర్ ప్లాన్ తో నిర్మితమవుతున్న రాతి శిల్పాల నిర్మాణం పనులను జిల్లా ఎస్పీ సుదీర్ రామ్ నాథ్ కేకన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.వచ్చే జనవరి 2026,చివరి వారంలో జరగబోయే మహా జాతరను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దేవతల గద్దెలను సునాయాసంగా దర్శించుకొని వెళ్లే విధంగా మాస్టర్ ప్లాన్ తో రాతి నిర్మాణాలతో 200 ఏళ్ళు పాటు చరిత్ర నిలిచి ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్న పనులను ఎస్పీ పరిశీలించారు.రాతి శిల్పాలపై చెక్కిన ఆదివాసీల సంస్కృతిని ఒక్కొక్కటి వివరించి ఎస్పీకి పూర్తి స్థాయిలో సమాచారం అందించారు.ముందుగా ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,మేడారం పూజారులు ,స్థానిక పోలీస్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆదివాసి సంఘాల నాయకులు, ఇంజనీరింగ్ అధికారులు ,తదితరులున్నారు.

## గ్రామాభివృద్ధి నా లక్ష్యం

### కుదురుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చల్ల సమ్మిరెడ్డి





మహాదేవపూర్. డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం లోని కుదురుపల్లి గ్రామ అభివృద్దె లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యువకుడు చల్ల సమ్మిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చల్లా సమ్మిరెడ్డి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని . కుదురుపల్లి గ్రామ సర్పంచ్ గా కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు ల దివ్య ఆశీస్సులతో కుదురుపల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా కుదురుపల్లి ని తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.గ్రామంలో రహదారులకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని, రోడ్ల నిర్మాణం తో పాటు యువతకు క్రీడా క్రీడా గ్రౌండ్ కు ఏర్పాటు చేస్తానని గ్రామంలోని ప్రధాన కూడళ్లలో విద్యుత్ హైమాస్ లైట్ల తో పాటు అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పరుస్తానని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందేలా చూస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చూస్తానని గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానన్నారు. ఇంటింటికి పరిశుద్ధమైన త్రాగునీరు అందిస్తానని రైతుల సహకారంతో పంట పొలాలకు వెళ్లే రహదారిని అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుచేస్తా నని గ్రామం ను అనుకోని జాతీయ రహదారి ఉన్న ప్రజలకు బస్టాండ్ లేదని గెలిచిన వెంటనే మంత్రి సహకారంతో బస్టాండ్ ఏర్పాటు కృషి చేస్తానని కుదురుపల్లి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చల్ల సమ్మిరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నాడు.

# గ్రామాభివృద్ధి లక్ష్యం

### కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించండి

### ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

### కొనయమాకుల సర్పంచ్ అభ్యర్థి - వజ్ర రాజు



గీసుగొండ డిసెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే కొనయమాకుల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతూ నిజమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వజ్ర రాజు గ్రామ ప్రజలను కోరారు.ప్రచారంలో భాగంగా గ్రామ దేవత బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి గడప గడపకు వెళ్ళి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వజ్ర రాజు మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకే ఓటు వేయాలని కోరారు.ప్రజలు ఆశీర్వదంతో వేసే ఓటు మాకు ధైర్యం అని మన గ్రామానికి మార్పు తీసుకొచ్చే శక్తి ప్రజలు,యువతకు ఉందని చదువుకుని గ్రామ సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా అందుబాటులో ఉండి అండగా ఉంటామని,స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు క్రమశిక్షణ పట్టు దలతో రాణించాలి



చిట్యాల, డిసెంబర్ 11 మేజర్ న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువులలో రాణించాలని చిన్మయ మిషన్ టేకుమట్ల నిర్వాహకులు నేతుల రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సమస్యలను ఎదుర్కొని అనుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. క్రమ శిక్షణ పట్టుదల ఏకగ్రత విద్యార్థిని విద్యార్థులలో పునాది నుండే రావాలని ఉద్బోధించారు. తల్లిదండ్రుల కష్ట సుఖాలను ఎరిగి గురువుల విజ్ఞాన విషయాలను పాఠ్యాంశాల ఆధారంగా తీసుకొని విజయానికి జీవిత లక్ష్యానికి ఒక కర్త లాగా ఉండాలని కోరారు. కష్టాలు మిమ్ములను పక్కకు తోసేసిన సమస్యల గమ్యాన్ని మాత్రం వదలొద్దని, ఎదురేగి పోరాడాలని అన్నారు. విజయా కత్తి మీద సాము లాంటిదని దానిని ఎదుర్కొని జీవితంలో నిలబడాలని భయ బ్రాంతులకు గురి కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తౌటం లక్ష్మికి పద్మశాలి సంఘం మద్దతు



చిట్యాల, డిసెంబర్ 11 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం చిట్యాల సర్పంచ్ గా పోటీ చేస్తున్న తౌటం లక్ష్మి కి మద్దతు ప్రకటిస్తూ పద్మ శాలి కులస్తులు అత్యధిక మెజార్టీతో గెలి పించాలని జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. చిట్యాల గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తౌటం లక్ష్మి వారి కుటుంబ సభ్యులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో గెలిపిస్తే చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోవడం జరుగుతుందని తెలియజేస్తూ బీసీ వర్గానికి చెందిన మహిళను సర్పంచ్ గా ఎన్నుకొని కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి

వెంకటాపురం నూగూరు, డిసెంబర్ 11 సూర్యమేజర్ న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామంలో మరింత అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి అన్నారు.మండలం 8 వార్డులో బుధవారం ఆమె మాట్లాడుతూ తనను గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుసహకారంతో నిధులు మంజూరు చేయించి గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీ కాలువల





నిర్మాణం చేపడుతానని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చురుకుగా కొనసాగే విధంగా చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తానన్నారు.ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థినైన తనను ఆశీర్వదించి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి సీతాదేవి గార్లపాటి రవి సయ్యద్ అన్వర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## శిరిడి సాయిబాబా మందిరం వద్ద

# ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

### అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 11 సూర్యమేజర్ న్యూస్ : ములుగు జిల్లా మండల కేంద్రమైన వెంకటాపురంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం ప్రాంగణంలో, శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద





ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా ఘనంగానిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే అన్న ప్రసాద కార్యక్రమాన్ని శ్రీ సాయిబాబా భక్తమండలి, నిర్వహిస్తుండగా, ఈరోజు గురువారం జరిగిన అన్నప్రసాద కార్యక్రమం భక్తుడు, స్థానికులు సీనియర్ జర్నలిస్టు సుద్దపల్లి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో, భక్తులకు ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సాయిబాబా మందిరం వద్ద ఓం సాయి, శ్రీ సాయి, జయ జయ సాయి అనే భక్తుల నామస్మరణతో, ప్రసాదాన్ని సమర్పించి, హారతి ఇచ్చి అన్న ప్రసాద కార్యక్రమాన్ని సాయిబాబా భక్తమండలి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు అన్నదాత సుఖీభవ అని భక్తులు ఆశీర్వచనాలు పలికారు.







## అభివృద్ధి కొనసాగాలంటే...

## కత్తెర గుర్తుకు ఓటెయ్యండి

### అల్లం బాలిరెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి

### సర్పంచ్ అభ్యర్థి - ఫాతిమారాణి



గీసుగొండ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)జాతీయస్థాయిలో పేరు సంపాదించిన మరియాపురం గ్రామ అభివృద్ధి కొనసాగాలంటే తనకు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి ఫాతిమారాణి విజ్ఞప్తి చేశారు.గురువారం మరియాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి ప్యానల్ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌలమారి ఫాతిమారాణి గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిని ఫాతిమా రాణి మాట్లాడుతూ మరియాపురం గ్రామాన్ని దేశంలోనే ఆదర్శ గ్రామంగా పేరు తీసుకొచ్చిన మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి సహకారంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, మరియాపురం గ్రామం మరింత అభివృద్ధి జరగాలంటే తనను ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ప్రజా సేవకులు,మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి సలహాలు,సూచనలు పాటిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తానని ఆమె పేర్కొన్నారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని ఆమె తెలిపారు.

# వాసవి క్లబ్ ప్రతినిధులకు సేవా పురస్కారాలు

తొర్రూర్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : వాసవి క్లబ్ ప్రతినిధులకు సేవా పురస్కార అవార్డులు అందజేశారు. గురువారం తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వాసవి క్లబ్బులు చేసిన సేవా కార్యక్రమాలకు గాను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రీజియన్ 3 జోన్ 1 చైర్మన్ దాస సాయితేజ ఆధ్వర్యంలో జోన్ సోషల్ 2025 – దాస వారి సేవ పురస్కారాలు కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ గోపరాపు రామా ఉపేందర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్ జోన్ చైర్మన్ ఎం మోహన్ రావు, పాల్గొన్న కార్యక్రమంలో 2025 వాసవి క్లబ్ లకు చేసిన సేవలకు అవార్డులు ఇచ్చినారు. కార్యక్రమంలో వాసవి మాత చిత్రపటం దగ్గర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూర్ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి చత్రపతి శివాజీ యూత్ క్లబ్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొరూర్ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు ఉత్తమ అధ్యక్షులు గా చిదిరాల నవీన్ కుమార్ , ఉత్తమ ప్రధాన కార్యదర్శి గా ఇమ్మడి రాంబాబు , ఉత్తమ కోశాధికారి గా గోపరాపు నిరంజన్ లకు అవార్డుల ను అందించినారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన దాస వారి సేవా పురస్కారాలకు వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ భవిష్యత్తు లో వాసవి క్లబ్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూర్ అధ్యక్షులు బిజ్జాల. వెంకటరమణ, కోశాధికారి కే .చంద్రయ్య, వాసవి వనిత క్లబ్స్ అధ్యక్షురాలు చిధిరాల గీత, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి గీత , చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు చిదిరాల నిఖిల్ , ప్రధాన కార్యదర్శి కందుకూరి అఖిల్, వాసవి క్లబ్ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.








## జకారం గ్రామంలో ఆఖి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దాసరి సమత రమేష్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించుకుందాం

జెడి మల్లంపల్లి డిసెంబర్ 11(సూర్య మేజర్ న్యూస్)జకారం గ్రామ ఆఖి. పార్టీ బలపరిచిన దాసరి సమత రమేష్ గారిని,అత్యదిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం వుంది.. విద్యవతుండు. ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా చేసిన అనుభవం..ఎలాంటి అవినీతి మరక లేని నాయకుడు.నిత్యం ప్రజలతో మమేకమై వుండే సౌమ్యుడు జకారం గ్రామంలో సమస్యలా మీద అవగాహనా వున్న మనిషి.కరోనా కష్టాకాలములో ఇంట్లో పసిపిల్లలు వున్న కరోనా మహమ్మారి సమయంలో గ్రామంలో తనదైన ముద్ర వేసుకొని కరోనా బారిన పడిన వారి దగ్గరికి స్వయంగా వెళ్లి వారి యొక్క హ్యూమినిటీ పవర్ పెంచుటకు పళ్ళు గుడ్లు, కూరగాయలను సరఫరా చేసి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాడు గ్రామంలో సుమారు 14 మంది కరోనా భరినపడి మరణించగా వారి కుటుంబాలకు అండగా ఉండి సొంత మనిషిలా దగ్గరుండి దాన సంస్కరులు చేయించిన ఘనత ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నప్పటికీ ఎలాంటి వెనుకడుగు వేయకుండా ధైర్యంతో ముందుకు వెళ్లి వారికి వారి తాను నముకున్న ప్రజల కోసం. తెగించి కష్టపడ వ్యక్తి..యూత్ నాయకుడిగా క్రమశిక్షణ కల్గిన కార్యకర్తగా పార్టీలో మంచి గుర్తిపు వున్న వ్యక్తి, జాకారం గ్రామానికి సంబధం వున్న ఋూగట్టమా తల్లి '' గొడవలో హక్కుల కోసం పోరాడిన వ్యక్తి గా,ఆటట బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా (కత్తెర)గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

# భీమదేవరపల్లి మండలంలో ముగిసిన పంచాయితీ ఎన్నికలు

### మొత్తం పోలింగ్ శాతం 82.61 25 గ్రామాల్లో కొత్త సర్పంచ్లు ఎంపిక

భీమదేవరపల్లి, డిసెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య): మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం భీమదేవరపల్లి మండలంలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల అధికారులు, పోలీసులు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రజలు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించారు. మండల వ్యాప్తంగా 40897 మంది ఓటర్లలో 33788 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడంతో మొత్తం పోలింగ్ శాతం 82.61 గా నమోదైంది. సాయంత్రం చెల్లుబాటు అయ్యే ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, మండలంలోని మొత్తం 25 గ్రామాల్లో గెలిచిన నూతన సర్పంచ్ల వివరాలు సిద్ధమయ్యాయి.

**ముల్కనూర్ గ్రామం**

సర్పంచ్ పేరు: జాలి ప్రమోద్ రెడ్డి
రిజర్వేషన్: జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**ధర్మారం గ్రామం**

సర్పంచ్ పేరు: గోపగాని తిరుపతి
రిజర్వేషన్: జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**రసూల్ పల్లి**

సర్పంచ్ పేరు: మహేష్ యాదవ్
రిజర్వేషన్: బీసీ జనరల్
ఏ పార్టీ మద్దతు: బిజెపి

**వీర్లగడ్డ తండా(ఏకగ్రీవం)**

సర్పంచ్ పేరు: గుగులోతు పూర్ణిమ నాయక్
రిజర్వేషన్: ఎస్టి మహిళ
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**గాంధీ నగర్ (ఏకగ్రీవం)**

సర్పంచ్ పేరు: కేతిరి లక్ష్మారెడ్డి
రిజర్వేషన్: జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**వీరభద్ర నగర్**

సర్పంచ్ పేరు:కొర్ర గోపాల్
రిజర్వేషన్: ఎస్టీ జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**చంటయ్యపల్లి**

సర్పంచ్ పేరు:భూక్యా సునీత
రిజర్వేషన్: ఎస్టి మహిళ
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**విశ్వనాథ కాలనీ**

సర్పంచ్ పేరు: కస్తూరి సుధాకర్
రిజర్వేషన్: బిసి జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**రత్నగిరి**

సర్పంచ్ పేరు: వంగ తిరుమల
రిజర్వేషన్: జనరల్ మహిళ
ఏ పార్టీ మద్దతు: బిఆర్ఎస్

**సాయినగర్**

సర్పంచ్ పేరు: మేకల వెంకన్న
రిజర్వేషన్: బీసీ జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**మల్లారం**

సర్పంచ్ పేరు:గూడెల్లి కల్పన
రిజర్వేషన్: జనరల్ మహిళా
ఏ పార్టీ మద్దతు: ఇండిపెండెంట్

**కొత్తపల్లి**

సర్పంచ్ పేరు: సిక ప్రదీప్
రిజర్వేషన్: ఎస్సీ జనరల్
ఏ పార్టీ మద్దతు: బిఆర్ఎస్

**మాణిక్యాపూర్**

సర్పంచ్ పేరు: ముద్దసాని మమత
రిజర్వేషన్: జనరల్ మహిళ
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**రాంనగర్**

సర్పంచ్ పేరు: డప్పు శ్రీనివాస్
రిజర్వేషన్: ఎస్సీ జనరల్
ఏ పార్టీ మద్దతు: ఇండిపెండెంట్

**ఎర్రబెల్లి**

సర్పంచ్ పేరు: కాలేరు శ్రవణ్
రిజర్వేషన్: జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**బొల్లోనిపల్లి**

సర్పంచ్ పేరు: బొల్లి మానస
రిజర్వేషన్: జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**కొప్పూర్**

సర్పంచ్ పేరు: గద్ద కుమారస్వామి
రిజర్వేషన్: బీసీ జనరల్
ఏ పార్టీ మద్దతు: బిఆర్ఎస్

**రంగయ్యపల్లి**

సర్పంచ్ పేరు: మండల రజిని
రిజర్వేషన్: జనరల్
ఏ పార్టీ మద్దతు: ఇండిపెండెంట్

**గొల్లపల్లి**

సర్పంచ్ పేరు: నేతుల మోహన్
రిజర్వేషన్: బీసీ జనరల్
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**వంగర**

సర్పంచ్ పేరు: గజ్జల సృజన
రిజర్వేషన్: ఎస్సీ మహిళ
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**గట్లనర్సింగాపూర్**

సర్పంచ్ పేరు: బొల్లంపల్లి అజయ్
రిజర్వేషన్: ఎస్సీ జనరల్
ఏ పార్టీ మద్దతు: బిఆర్ఎస్

**ముత్తారం**

సర్పంచ్ పేరు: ఊరడి భారతి
రిజర్వేషన్: జనరల్ మహిళ
ఏ పార్టీ మద్దతు: కాంగ్రెస్

**ముస్తఫాపూర్**

సర్పంచ్ పేరు: గడ్డం సుజాత
రిజర్వేషన్: జనరల్ మహిళ
ఏ పార్టీ మద్దతు: ఇండిపెండెంట్

**కొత్తకొండ**

సర్పంచ్ పేరు: సిద్దమల్ల రమ
రిజర్వేషన్: ఎస్సీ మహిళ
ఏ పార్టీ మద్దతు: బిజెపి

**భీమదేవరపల్లి**

సర్పంచ్ పేరు: మాచర్ల కుమారస్వామి
రిజర్వేషన్: జనరల్
ఏ పార్టీ మద్దతు: బిజెపి

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## - గుడెప్పాడ్ గ్రామసర్పంచ్ అభ్యర్థి పరికి రమేష్ బాబు



ఆత్మకూరు డిసెంబరు 11, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరికి రమేష్ బాబు గ్రామంలో పెద్ద ఎత్తున యువకులు మహిళలు రైతులు గ్రామస్తులు అందరితో కలిసి స్థానిక పంచాయతీఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ఓటర్లను కోరారు నేను గ్రామ అభివృద్ధి కోసం నిత్యం పనిచేస్తానని నేను ఒక నిరుపేద దళిత కుటుంబం నుండి వచ్చిన వాడిని పేద ప్రజల బాధలు ఏంటో నాకు తెలుసు అని నన్ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటానని యువకులకు ఉపాధి అవకాశాల కోసం స్థానిక బ్యాంక్ అధికారులతో మాట్లాడి లోన్లు వారికి ఇప్పించి ఉపాధి కల్పించి వారి అభివృద్ధి కోసం పాటుపడతానని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించి మహిళా సంఘాల అభివృద్ధికి పాటుపడతానని ,గ్రామంలో ఉన్న సమస్యలన్నింటిని తీర్చిదిద్ది గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని ఎలా నిర్మూలించాలని గ్రామ ప్రజలతో చర్చించి సమస్యలు రాకుండా చేస్తానని నేను ఒక చదువుకున్న బిడ్డని గ్రామంలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా చేస్తానని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సకాలంలో లబ్ధిదారులందరికీ అందించే విధంగా కృషి చేస్తానని నేను గెలుపు కోసం ముందు వరస లో ఉన్నానని మన గ్రామ ముద్దుబిడ్డ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి సహకారంతో, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో ,మండలంలోని అన్ని గ్రామాల కంటే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు యువకులు, విద్యార్థులు మహిళా సంఘం నాయకురాండ్లు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు.



# శాశ్వత కుటుంబ నియంత్రణ పాటించడంలో పురుషులు ముందుండాలి

## - జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య



ఆత్మకూరు డిసెంబరు 11, మేజర్ న్యూస్ (సూర్య): శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడంలో పురుషులు ముందుండాలని భర్తగా అది వారి బాధ్యతగా భావించాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. పురుషులకు కోత కుట్టు లేని ఎన్ ఎస్ వి ఆపరేషన్ పట్ల అవగాహన కలిగించడంతో 'పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపులు నిర్వహించడంలో భాగంగా గురువారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ఎస్ వి ఆపరేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం చేశారు. ఈ శిబిరంలో (24)మంది పురుషులకు ఎన్ ఎస్ వి ఆపరేషన్ చేసినట్లు ఆయన తెలియజేశారు. అలాగే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన అంతర ఇంజక్షన్ ,కాపర్టీ ,నోటి మాత్రలు నిరోద్ గురించి కూడా అర్హులైన దంపతులకు అవగాహన కలిగించాలని ఆయన సిబ్బందికి సూచించారు.ఎన్ ఎస్ వి సర్జన్ డాక్టర్ కృష్ణారావు ఎన్ ఎస్ వి ఆపరేషన్లు నిర్వహించారు. చాలా తేలికైన ఈ కోత కుట్టు లేని ఆపరేషన్ వల్ల పురుషులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఇక ముందు కూడా ఇలాంటి క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు . స్థానిక వైద్యాధికారి డాక్టర్ కె. స్పందన సూపర్వైజర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి నోటా ఒకటే మాట కుమ్మరికుంట్ల రెబల్ సర్పంచ్ అభ్యర్థి సాయిదుర్గ - అనిల్ గెలుపు బాట

- భార్యాభర్తలం ఇద్దరం ఉన్నత విద్యావంతులం
- ఆశతో కాదు ఆశయంతో వస్తున్నాం
- ఊరు రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వండి
- ఉంగరం గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించండి



దంతాలపల్లి,డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి కారుపోతుల సాయిదుర్గ - అనిల్ ఓటర్లను అభ్యర్థించారు.గ్రామంలో అందరి నోట ఒకటే మాట సర్పంచ్ అభ్యర్థి సాయిదుర్గ - అనిల్ గెలుపు ఖాయం అంటున్నారు.గురువారం బారీగా తమ మద్దతు దారులతో గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఇంటింటికీ వెళ్లి మహిళలను పలకరించి బొట్టు పెట్టి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త నేను ఇద్దరం ఉన్నత విద్యావంతులం ఆశతో కాదు....ఆశయంతో గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచారని, గత కొన్ని సంవత్సరాలుగా నా భర్త చేస్తున్న సేవా కార్యక్రమాలు మీరందరు చూశారు. సర్పంచ్‌గా గెలుపుని సాధిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా తమ శక్తిమేర సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,మీ కష్టసుఖాల్లో పాలు పంచుకొని, గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నామని,గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు:ఉన్నాయి.వాటిని పరిష్కరించుటకు గ్రామంలోని పలు సంఘాల,నాయకులు సహకారంతో ముందుకు సాగుతానని,గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు,గ్రామ రహదారులు, శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చేయడం, యువతకు ఉపాధి అవకశాలు, క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి. మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గంధసిరి లక్ష్మయ్య, రాచకొండ మధు,గంధసిరి అమ్మయ్య రాములు, కొలనుపాక వీరస్వామి, కారుపోతుల జంపయ్య, చామకూరి నరేష్,కొంపెల్లి యాకయ్య, కారుపోతుల రాములు,ధైద భరత్, గంధసిరి ఉప్పలయ్య, సూత్రం వీరన్న, ఉపేంద్ర, సంధ్య, హైమ, యమున తో పాటు బారీగా గ్రామ ప్రజలు, నాయకులు,యువత ప్రచారంలో పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

## - సర్పంచ్ అభ్యర్థి కొత్త యాకయ్య







దంతాలపల్లి,డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని ఆగాపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొత్త యాకయ్య గురువారం ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయనకు గ్రామస్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన యాకయ్య. వార్డు సభ్యుల అభ్యర్థులు,ముఖ్య నాయకులు నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాల్లతో కలిసి వాడవాడల ప్రతి ఇంటికి తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం అని అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఆగాపేట గ్రామ ప్రజల ఆశీర్వా దాలతో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నాయకత్వంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త అంతయ్య,వెంకట్రాములు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్



## - సర్పంచ్ అభ్యర్థి భుక్య బొందమ్మ

కొడకండ్ల,డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల,మండలంలోని ఐక్యతండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య బొందమ్మ గురువారం ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయనకు గ్రామస్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన బొందమ్మ వార్డు సభ్యుల అభ్యర్థులు,ముఖ్య నాయకులు నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు మహిళా నాయకురాల్లతో కలిసి వాడవాడల ప్రతి ఇంటికి తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ అభివృద్దే నా ప్రధాన లక్ష్యం అని అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఐక్యతండ గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## - బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



ఆత్మకూరు డిసెంబరు 11, మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి బయ్య రమ రాజు మరియు వార్డ్ మెంబర్లు బయ్య పైడి, వేములపల్లి శ్రీలత ,మాచర్ల స్వామి ,గుండబోయిన రఘుపతి, భయ్యా సునీత శ్రీనివాస్, బయ్య రాజు గెలుపు కొరకు నిర్వహించిన ఇంటింటికి విస్తృత ప్రచారం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ,ఎన్నికల మండల ఇంచార్జ్ డా.సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని అందుకే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి బయ్య రమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తాయని ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇవ్వమని పింఛన్లను నిలిపివేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తోందని, రోడ్లు, పీఎం కిసాన్, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశానాల అభివృద్ధి వంటి పనులు ఆ నిధులతోనే నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు, ఉడుతల మురళి, ఉష రెడ్డి సంపత్ రెడ్డి ,తోపుచర్ల అర్చన, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, భయ్యా రాజు ,వేములపల్లి శ్రీలత, రేవూరి రాజేందర్ రెడ్డి ,భయ్యా కళ్యాణి ,కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్ ,మాచర్ల స్వామి ,గుండెబోయిన రఘుపతి ,భయ్యా మాలగం ,వెలదే అయోధ్య ,వరికేల రామకృష్ణ ,యాట భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

## - పెద్దముప్పారం గ్రామ స్వసంత్ర అభ్యర్థి కందిమల్ల భరత్ బాబు

దంతాలపల్లి, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థి కందిమల్ల భరత్ బాబు గురువారం ముమ్మర ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం మా నాన్న కందిమల్ల అశోక్ బాబు గ్రామ సర్పంచిగా ఎన్నుకోబడి గ్రామాభివృద్ధికి కృషి చేశాడని, గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి సమస్యను తీర్చాడని, ముప్పై సంవత్సరాల తర్వాత బీసీ రిజర్వేషన్ వచ్చిందని కందిమల్ల అశోక్ బాబు ఆశయాలను నెరవేర్చడానికి, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఒకసారి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని కందిమల్ల భరత్ బాబు గ్రామస్తులను కోరారు. తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్త నాగార్జున, వెంకన్న,నట్టి వెంకటేశ్వర్లు,పోలేపల్లి రమణ శర్మ పాల్గొన్నారు.



# మండలంలో ప్రశాంతంగా సాగిన ఎన్నికల ప్రక్రియ

## - శతాబ్ది వయసులోఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు





నెల్లికుదురు డిసెంబర్ 11 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో పూర్తిగా 31గ్రామపంచాయతీలలో ఒక్క గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా 30 గ్రామపంచాయతీలలో గురువారం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మొదటి విడతలో భాగంగా మండలంలో నిర్వహించిన ఎన్నికలలోమొత్తంగా 35095 ఓట్లు నమోదు కాగాఅందులో మగవారివి 17,456 ఓట్లు,ఆడవారివి 17639 ఓట్లునమోదు కావడం జరిగింది. ఓటుహక్కునిర్వీర్యం కాకుండా110 సంవత్సరాలకోలవెంకటమ్మ అనే వృద్ధురాలు వీల్‌చైర్‌లో వచ్చి ఓటు హక్కును వినియోగించుకుని, ఓటుకున్న విలువనుచాటారు.

# చుక్క ముక్క నోటు పంచలే..

## - స్వతంత్ర అభ్యర్థిగా జక్క లక్ష్మయ్య మూడో సారీ గెలుపు



మహబూబాబాద్ డిసెంబర్11మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో భాగంగా సంద్రలగూడెం గ్రామ పంచాయతీ స్వతంత్ర అభ్యర్థి పోటీ చేసిన జక్క లక్ష్మయ్య ఓటర్లకు ఎలాంటి చుక్క, ముక్క,నోటు పంచకూడా 144ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైదని, కానీ ఈ రోజుల్లో ప్రజలకు డబ్బు, మద్యం అలవాటు చేసి ఓట్లును కోనుగోలు చేస్తున్నారని అన్నారు.కానీ తాను మాత్రం ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును గ్రామానికి సేవ చేసి వ్యక్తులను ఎన్నుకోవాలనే లక్ష్యంతో ఎవరికి చుక్క, ముక్క, నోటు పంచలేదన్నారు. తనపై నమ్మకంతో తనను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం





తరిగొప్పుల డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల అభివృద్ధి కోసం పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏదునూరి శివమణి నర్సింలు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని వారి దీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మహిళా కార్యకర్తలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి
- తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ, స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ
- సమన్వయంతో ఎన్నికలను నిర్వహించాలి: ఎంపీడీవో వెంకట శివానంద్



చెన్నారావుపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం చెన్నారావుపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు ఎంపీడీవో వెంకట శివానంద్ అధ్యక్షతన శిక్షణ సమావేశం జరిగింది. మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు , చిప్ప పరమేశ్వర్ ఎన్నికల శిక్షణ ఇచ్చారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో వెంకట శివానంద్ ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ప్రతి గ్రామంలో అధికారులు సమర్థవంతంగా పని చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ప్రాథమిక, తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, సిబ్బంది నియామకాలు, అవసరమైన సామగ్రి పంపిణీ వంటి అంశాలపై తగిన ఏర్పాట్లు చేసామన్నారు. స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ ప్రసంగిస్తూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బూత్ వారీగా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల సమీకరణ, నూరు శాతం ఓటింగ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు, ఎన్నికల కోడ్ అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థి, కార్యకర్త, ఓటరు తప్పనిసరిగా ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో రాజకీయ ప్రేరేపణ లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# పెదపాహాడు గ్రామం అభివృద్ధి నా లక్ష్యం

- గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి చంద్రశేఖర్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





జనగామ జిల్లా,సూర్య ప్రతినిధి డిసెంబర్11 మేజర్ న్యూస్): జనగామ జిల్లా పెద్దపహాడ్ గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గద్ద చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల ప్రచారం చంద్రశేఖర్ సందర్భంగా గ్రామంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై తెలంగాణకు అన్ని విధాలుగా బాగుపరిచిన బి ఆర్ఎస్ ని గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు బిఆర్ఎస్ నుండి చంద్రశేఖర్ కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపిస్తే మీ ఊరు కి కావాల్సిన నిధులు మరియు అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తాడు గ్రామ సర్పంచ్ గా కత్తెర గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గద్ద చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# పదవులు ఉన్న దక్కని ఫలితం

- ఎమ్మెల్యే సొంత గ్రామంలో బిగ్ షాక్
- సర్పంచ్ ను గెలిపించుకోవాలని డిసిసి
- 27ఓట్లతో స్వతంత్ర అభ్యర్థి గెలుపు
- మొత్తం 41సర్పంచ్ స్థానాలకు ఎన్నిక
- 22 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్




మహబూబాబాద్ డిసెంబర్ 11మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సొంత గ్రామం సోమ్లాతండాలో ఆ గ్రామ ఓటర్లు ఎమ్మెల్యే బిగ్ షాక్ ఇచ్చారు. గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సోమ్లా తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భూక్య కౌసల్య 27ఓట్లతో ఓటమి చవిచూశారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఇదే గ్రామం నుండి డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమామురళినాయక్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లు పదవిలో ఉన్నప్పటికీ ఆ సర్పంచ్ స్థానాన్ని గెలుచుకోవడం గమనార్హం..మండలంలోని 41 గ్రామపంచాయతీ ఉండగా కాంగ్రెస్ 22 స్థానాలకే పరిమితం అవ్వగా బిఆర్ ఎస్ 13, బిజేపి 1, స్వతంత్ర అభ్యర్థులు 5 స్థానాలు గెలుచుకున్నారు.

# గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం



నల్లబెల్లి 11 డిసెంబర్ మేజర్ సూర్య : గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా నల్లబెల్లి యస్సి మహిళా రిజర్వ్ కావడంతో సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నాగేల్లి జ్యోతి. డా.ప్రకాష్ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం ఇవే తన ప్రాధాన్యతలు అని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన ప్రతీ పనిని సాధించేందుకు కృషి చేస్తాను అని చెప్పారు. నిరంతర ప్రజాసేవ చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజల హృదయాలలో నిలవడమే నా లక్ష్యం అంటూ ప్రజల ఆశీర్వాదం కోరారు. గ్రామ ప్రజల అభిమానం, సహకారమే తమ విజయం నిర్ణయిస్తుందని అన్నారు.

# నైనాలలో ప్రభంజనం సృష్టించిన బిఆర్ఎస్

- 12 వార్డులకు 12 బిఆర్ఎస్ వార్డులు కైవసం



నెల్లికుదురు డిసెంబర్11మేజర్ న్యూస్(సూర్య) గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మొదటి విడుతలో గురువారం మండలంలోని నైనాలలో ప్రత్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి బిఆర్ఎస్ పార్టీఘనవిజయాన్ని సాధించి,ప్రభంజనం సృష్టించింది. గ్రామంలో మొత్తం 12 వార్డులు పోలింగ్ జరిగితే12 వార్డులు బిఆర్ఎస్ తన ఖాతాలో జమ చేసుకుంది. సర్పంచ్ అభ్యర్దిగా బరిలో నిలిచిన యాసం సంధ్యరమేష్ గ్రామ ప్రజలలో బిఆర్ఎస్ పై ఉన్న అభిమానాన్ని చైతన్యపరిచి ఆరువందల అత్యధిక మెజారిటితో గెలిచారు.